W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-4-2025



06

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించండి

- బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ అభివృద్ధి చేయాలి
- ఫుడ్ ప్రాసెసింగ్ తో పంట విలువ పెరుగుతుంది
- రైతులకు చేయూతనందించాలి
- సమీక్షలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు



06

## ఎమ్మెల్యే కార్యాలయం వద్ద డప్పులతో నిరసన

**సమస్యలను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే పాయం**

మణుగూరు,మహా: మణుగూరు మున్సిపలిటీ కార్మికులు వారి సమస్యలపై సమ్మెబాట పట్టారు. గురువారం మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు డప్పులతో నిరసన ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.



05

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- 14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం
- 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, మహా:

ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్‌ను మంత్రి ప్రారంభించారు.



08

## మావోయిస్టుల కుట్ర భగ్నం

### నాలుగు ఐఈడి గుర్తించి నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు

భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన నాలుగు ఐ ఈ డీ లను భద్రతా బలగాలు గుర్తించి వాటిని నిర్వీర్యం చేశారు. చర్ల సమీపంలోలోని సరిహద్దు ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భీమవరం నుండి పూసుగుప్ప వెళ్లే దారిలో కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు మావోయిస్టులు బీరు బాటిళ్లలో అమర్చిన నాలుగు ఐ ఈ డి లను గుర్తించారు.

02

FOLLOW: @ANNTELUGU


11-4-2025

WWW. EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు



### బకాయిలు తక్షణమే చెల్లించాలని...

# ఎమ్మెల్యే కార్యాలయం వద్ద డప్పులతో నిరసన

## సమస్యలను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే పాయం

**మణుగూరు,మహా:** మణుగూరు మున్సిపలిటీ కార్మికులు వారి సమస్యలపై సమ్మెబాట పట్టారు.గురువారం మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు డప్పులతో నిరసన ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని వారికి ఇచ్చే పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు లేక కార్మికులు ఆందోళన బాట పట్టారని ప్రధానంగా మూడు సంవత్సరాల నుంచి కార్మికులకు రావలసిన బకాయిలు ఒక్కొక్కరికి సుమారుగా ఒక లక్ష ఎనభై వేలు అని మొత్తంగా చూసుకుంటే రూ, 40 లక్షల వరకు కార్మికులకు రావాల్సి ఉందని కమిషనర్లు మారుతున్నారు తప్ప కార్మికులకు మాత్రం బకాయిలు ఇవ్వటంలో లోపం ఉందని అందుకుగాను జిల్లా కలెక్టర్ కి స్థానిక ఎమ్మెల్యేకి గతంలో చెప్పి ఉన్నారని అయినా ఈ సమస్య పరిష్కారం కావట్లేదని ఇప్పుడు నాలుగో రోజు సమ్మెలో స్థానిక ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇచ్చామన్నారు . ఎమ్మెల్యే స్పందించి కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పడం సంతోషకరమని అన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె విరమించే లేదని సత్ర పల్లి సాంబశివరావు అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు పల్లపు నాగేశ్వరరావు సిహెచ్ నరసింహారావు. దుర్గయ్య. రమాదేవి. పుల్లయ్య, ఎల్లమ్మ లక్ష్మీనారాయణ, వేణు ,హరీష్ , చంద్రయ్య సాయమ్మ, నరసమ్మ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.




## 3న వైరాలో టియుసీఐ జిల్లా మహాసభలు




**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలో టియుసీఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జిల్లా మహాసభలు ఏప్రిల్ 13న ఆదివారం వైరా పట్టణంలో జరుగనున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం పారిశ్రామిక వాడలో గురువారం పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ “కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాసేలా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చింది. ఉపాధి కల్పనలో కేంద్రం విఫలమైంది. ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని కార్మికులను ఆదుకోవాలి,” అని అన్నారు. ఈ ప్రదర్శనలో టియుసీఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాసులు, కంకణాల శ్రీనివాస్, నేతలు ఎన్. శ్రీను, వెంకన్న, తిరుపతయ్య, రమేష్, నన్నే శ్రీను, పాక లింగయ్య, ఎల్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్యాస్ ,పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గం

### సీపీఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి



**చర్ల, మహా:** సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని నినదిస్తూ సీపీఐ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంట గ్యాస్, పెట్రోల్ ,డీజిల్, ధరలు పెంచడం దుర్మార్గమని పేదలపై మహిళలపై గ్యాస్ భారం పేద వర్గాల పైన పెట్రోల్ డీజిల్ భారం మోపడమే బిజెపి యొక్కరాజనీతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చమురు ధరలుతగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందని అర్ధరాత్రి వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచి పేదలపై భారం మోపిపెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి వీటిని ఆయా కంపెనీలే భరించాలని మంత్రివర్గం పేర్కొనటం దుర్మార్గమని ఏదో ఒక రోజు మరల పెట్రోల్ డీజిల్ ధరలు పెంచరనే గ్యారెంటీ లేదని అనుమానం వ్యక్తం చేశారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాలు గడిచిపోయిందని 11 సంవత్సరాల లో పేద మధ్యతరగతి సామాన్యప్రజలపై పెనుబారం మోపటానికి అనేకసార్లు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా మోడీ పాలన సాగుతుందని పెట్టుబడిదారులకు బహుళ జాతి సంస్థలకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అలాంటి విధానాలకు మోడీ స్వస్తి పలకాలని. తక్షణమే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలుని ర్వహిస్తామని. హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు. అడ్డగర్ల తాతాజీ, కనితి మంగమ్మ, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కోడి రెక్కల రాజారావు,కల్లూరి సీతారాములు, మునిగిల రామారావు, కట్టం నాగేశ్వరరావు,నాగరాజు, నరసింహారావు,రమణ, మహేష్, తేజ,వెంకటరావు, శ్రీను,వెంకటేష్, మోహన్ రావు, సత్యనారాయణ,సీతయ్య పాల్గొన్నారు.

# ఏప్రిల్ 11న పూలే జయంతి విజయవంతం చేయాలి

ఖమ్మం, ఏప్రిల్ –10:మహా: నేడు (ఏప్రిల్ 11న) నిర్వహించు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్యక్రమము అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 11న ఉదయం 9.00 గంటలకు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలాంకరణ, తదుపరి ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ నిర్వహించబడును.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి



చింతకాని - మహా: బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు చింతకాని మండల పార్టీ ఆద్వర్యం లో లచ్చగూడెం గ్రామంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడం లో పూర్తిగా విపలం అయిందని ఆయన పేర్కొన్నారు. హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం



ఖమ్మం - మహా: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించాల్సిన విషయం అని అన్నారు. ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయానియంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలకు శత విధాల ప్రయత్నిస్తోంది తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కండల్లో ఆనందాలు, హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్ దివ్య శంకర్ నాయక్, ఏలూరి రజినీ, బిక్కసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తడితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులపై కమిషనర్ పర్యవేక్షణ

ఖమ్మం - మహా: రాజీవ్ యువ వికాసం పథకం అమలులో పారదర్శకత, సమర్థత, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రక్రియ నడపాలని మున్సిపల్ అధికారులు కట్టుబడి ఉన్నారు. అందులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగుతోందా లేదా అన్నదాన్ని మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య స్వయంగా పరిశీలించారు. ప్రతి దరఖాస్తుదారుడి సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలని, యూనిట్ల ఎంపిక, అనుభవం వంటి అంశాలను వివరంగా పరిశీలించాలని ఆదేశించారు. కమిషనర్ ఈ పర్యటనలో అధికారుల తీరును పరిశీలిం చడంతో పాటు, దరఖాస్తుదారుల సమస్యలను స్వయంగా విన్నారు. మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. దరఖాస్తుదారులు సమర్పిస్తున్న అప్లికేషన్లను పరిశీలిస్తూ, వారితో వ్యక్తిగతంగా మాట్లాడారు. దరఖాస్తుదారులు ఎలాంటి యూనిట్ కోసం దరఖాస్తు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, కౌంటర్ల వద్ద పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ పర్యవేక్షణకు వచ్చిన ప్రతిస్పందనతో, ప్రజల్లో నమ్మకం పెరిగింది. దరఖాస్తుదారులు అప్లికేషన్ ప్రక్రియ సులభంగా జరుగుతున్నదంటూ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆధారాలపై ప్రత్యేక దృష్టి

ఆయా యూనిట్లపై వారికి అనుభవం ఉందా, కుటుంబ సభ్యుల సహకారం ఉందా వంటి విషయాలను వివరంగా తెలుసుకున్నారు. అంతేగాక, అప్లికేషన్‌కు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం లాంటి ఆధారాలు సమర్పిస్తున్నారా లేదా అన్నదానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో, ప్రతి దరఖాస్తు వివరాన్ని రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారా లేదా అన్నదానిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్క దరఖాస్తుదారుడి వివరాలు సమగ్రంగా రిజిస్టర్‌లో ఉండాలనీ, ఏ ఒక్క దరఖాస్తు కూడా విస్మరించబడకూడదనీ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

## రైల్వే గోడ నిర్మాణం వెంటనే ఆపివేయాలి

మధిర ఏప్రిల్ 10 మహా: పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ వైపు నుండి తెలంగాణ తల్లి విగ్రహం వైపు ప్రయాణికులు వెళ్ళుటకు ఉన్న అవకాశాలను మూసివేస్తూ గోడ నిర్మించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిర్మాణాన్ని ఆపివేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల కార్యదర్శి మందా సైదులు డిమాండ్ చేశారు చాలా కాలంగా డిమాండ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు, ఫ్లై ఓవర్ రిపేర్లు పూర్తికాకుండానే నడక మార్గాన్ని పూర్తిగా మూసివేయడం తీవ్ర అసౌకర్యాన్ని, నష్టాన్ని మధిర పట్టణ ప్రజలకు మిగిల్చనుంది అన్నారు. మధిర పట్టణ అభివృద్ధి పిచ్చివాడి చేతిలో రాయిగా మారిందని దానిని సరి చేసుకోవాల్సిన బాధ్యత మధిర పట్టణ ప్రజలదేనని అది పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు ఇప్పటికే మధిర పట్టణంలో సరైన రోడ్డు అవకాశాలు లేవనీ మధిర మెయిన్ రోడ్ లో కొనుగోలు అమ్మకాలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. చాలాకాలంగా మెయిన్ రోడ్ వ్యాపారస్తులు జీరో బిజినెస్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఈ గోడ నిర్మాణం, వినియోగదారులను వ్యాపారస్తులను మరింత ఇబ్బందులకు గురిచేస్తుంది. అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి.




# విద్యతోనే భావి తరాలకు బంగారు బాట

## వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల

**చర్ల, మహా :** విద్యతోనే భవిష్యత్ తరాలకు బంగారుబాట పడుతుందని వనవాసీ కల్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు తన తండ్రి గాదంశెట్టి బాల నర్సింహం వర్దంతి సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందచేసారు. గురువారం స్దానిక కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పేద విద్యార్దుల చదువులను దాతలు చేస్తున్న సహకారం మరువ లేనిదని అన్నారు. వనవాసీ విద్యార్ది నిలయాలకు ప్రభుత్వం, కార్పోరేట్ శక్తుల నుండి భారీగా విరాళాలు రావని, ఒకవేళ అటువంటి వారు ఇచ్చినా సంస్ద తీసుకోదని వెల్లడించారు. కేవలం స్దానికంగా గల దాతల సహకారంతోనే సంస్ద నిర్వహణకు ఉపయోగిస్తామని స్పష్టం చేసారు. చర్ల మండల ప్రజలు ఎంతో దాణగుణం ఉన్న వారని ప్రశంసించారు. విద్యార్దుల ఉన్నతిలో స్దానిక దాతలు సహకారం అందించడం అబినందనీయమన్నారు. గాదంశెట్టి కుటుం బం సంస్దకు ఎంతగానో సహకరిస్తోందని సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్దులు సైతం దాతల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా మంచిగా చదవి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఒక్క తరం చదివి ఉద్యోగంలో స్దిర పడితే భావి తరాలు సైతం ఉన్నతులుగా ఉంటారని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్ది కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్దులకు వితరణ అందించిన గాదంశెట్టి నర్సింహారావు కుటుంబానికి నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీ చైర్మన్ దౌర్జన్యం

### పైరకొచ్చిన పంట ధ్వంసం.. ఫిర్యాదు చేసిన కౌలు రైతు

### ప్రదీప్ రెడ్డి పై కేసు నమోదు


ప్రదీప్ రెడ్డి


కౌలు రైతు

**తల్లాడ, ఏప్రిల్, 10( మహా):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డిపై కేసు నమోదు అయింది.బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు అనే కౌలు రైతు మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన వేమిరెడ్డి పద్మావతి అనే మహిళా రైతుకు సంబంధించిన సర్వేనెంబర్ 189/ఈ లోని ఎకరం వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేసుకుంటుండగా కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి కక్షపూరితంగా పైరకు వచ్చిన తన పంటను ట్రాక్టర్ తీసుకెళ్లి ధ్వంసం చేయడం జరిగిందని స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని,ఆరుగాలం శ్రమించి సుమారు లక్ష 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టగా పంట చేతికి వచ్చే సమయానికి తన పంటను ట్రాక్టర్ తో దున్ని ధ్వంసం చేశాడని, అధికారులు ఈ ఘటనపై విచారించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

**ప్రదీప్ రెడ్డి నుంచి రక్షణ కల్పించాలని మరో వ్యక్తి ఫిర్యాదు**

కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి నుండి తనకు ప్రాణహాని ఉందని,తనకు ప్రదీప్ రెడ్డి నుండి రక్షణ కల్పించాలని కుర్నవల్లి గ్రామానికి చెందిన తేళ్లూరి దావీదు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాల ప్రకారం కుర్నవల్లి రెవెన్యూ పరిధిలోని వేమిరెడ్డి పద్మావతి అనే మహిళ రైతు వద్ద కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తానని తెలిపాడు. గత మూడు రోజుల క్రితం అయిలూరి ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి ట్రాక్టర్ తీసుకొచ్చి చేతికొచ్చిన పంటను ధ్వంసం చేయడమే కాకుండా, తనను కులం పేరుతో దూషించి దాడికి ప్రయత్నించాడని తెలిపాడు. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే తనకు ప్రదీప్ రెడ్డి వల్ల ప్రాణహానిఉందని, తనకు రక్షణ కల్పించాలని స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపాడు.

## క్షయ వ్యాధి రహిత సమాజానికై కృషి



**తల్లాడ, ఏప్రిల్, 10( మహా):** తల్లాడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పినపాక పంచాయతీలో క్షయ వ్యాధి ప్రబలిన మహిళా మూర్తికి డాక్టర్ ఐ.రత్న మనోహర్ ఏడు రకాల నిత్యవసర న్యూట్రిషనల్ సరుకులను ఆరు నెలల పాటు అందించడానికి ముందుకు వచ్చి మొదటి నెల న్యూట్రిషన్ కిట్టును అందించారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ఎవరు అపోహలు పెట్టుకోవద్దని, టీబీ పూర్తిగా తగ్గిపోయే జబ్బు. అని,టిబి వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటూ టీబీ రహిత సమాజం, నికి, కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తల్లాడ మండలంలో ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి, టీబీ, వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, టీబీ,వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, స్టాఫ్ నర్స్ కళావతి, టీబీ చికిత్స సూపర్వైజర్, వై,సురేష్, ల్యాబ్ సూపర్వైజర్, సంజీవ్ కుమార్, ఫార్మసిస్ట్, శ్రీను, ఏ,ఎన్,ఎం. సునీత పాల్గొన్నారు.

## ఏసిబి వలలో సిఐ

**మహా భద్రాచలం:** భద్రాచలం పోలీస్టేషన్ సి ఐ రమేష్, సి ఐ గన్ మెన్ రామారావు, మరో ప్రైవేట్ వ్యక్తి కార్తీక్ ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు ఖమ్మం ఏ సి బి డి ఎస్ పి రమేష్ తెలిపారు.వివరాలలోకి వెళ్తే... బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం నుండి భద్రాచలం గ్రావెల్ తరలిస్తున్న లారీ ని మార్చి 19 న పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు.సి ఐ గన్ మెన్ రామారావు సి ఐ తో నేను మాట్లాడి కేసు లేకుండా చూస్తానని లారీ ని వదిలేందుకు యజమాని నుండి రు. 30 వేలు డిమాండ్ చేసి, రు. 20 వేలు ఇచ్చే విధంగా మాట్లాడుకుని కార్తీక్ అనే వ్యక్తి ఖాతా లోకి నగదు బదిలీ చేపించాడు. లారీ యజమాని పిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో సి ఐ రమేష్ చెప్తేనే నేను లారీ యజమానితో మాట్లాడి డబ్బులు కార్తీక్ అనే ప్రయివేటు వ్యక్తి ఖాతాలోకి ట్రాన్స్ఫర్ చేపించానని ఏసీబీ అధికారుల విచారణలో తెలిపాడు. దీంతో సి ఐ రమేష్ తో పాటు, గన్ మెన్ రామారావు, కార్తీక్ అనే ప్రయివేటు వ్యక్తి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఏసీబీ ఖమ్మం డి ఎస్ పి రమేష్ పేర్కొన్నారు.

## దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ




**తల్లాడ, ఏప్రిల్, 10( మహా):** పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించాలని , సిపిఐ, (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టి, యు, సి,ఐ. ఆధ్వర్యంలోఈరోజు తల్లాడ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం, జరిగింది. లాల్మియామాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు-క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను వంచించి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజలను పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను , పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రజలపై మరింత భారం వేయడం సిగ్గుచేటని అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు - వంట గ్యాస్ ధరలను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేని పక్షంలో ప్రజలే, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి,యు,సి,ఐ జిల్లా ఉపాధ్యక్షులు, డి శ్రీనివాసరావుతల్లాడ ఏరియా కమిటీ నాయకులు రమణ, శ్రీను,రాఘవ వెంకటేశ్వర్ రెడ్డి, ఆనందరావు, పుల్లయ్య యాకూబ్,సుబ్బారావు పాల్గొన్నారు

## సన్నబియ్యం పథకం ఎంతో గొప్పది..



**ఖమ్మం - మహా:** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో బువ్వ పెట్టే పథకం ఎంతో గొప్పదని.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మంత్రి ఉత్తమ్ నిర్వహించిన జూమ్ మీటింగ్ లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు దొడ్డు బియ్యం సరఫరా చేసిందని.. వాటిని పేదోళ్లు తినలేక ఇబ్బంది పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.13 వేల కోట్లు వెచ్చించి.. పేదలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తోందని చెప్పారు.

## డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**కూసుమంచి, ఏప్రిల్ 10, మహా:** డీలర్లు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి డివిజన్ అగ్రికల్చర్ అధికారి సరితా ఆదేశించారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పురుగుమందులు ఎరువులు మరియు విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. మండలంలోని ఎరువు పురుగుమందుల విత్తనాల డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం విక్రయాలు జరపాలని, నిబంధనలు అతిక్రమిస్తే అట్టి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ తెలిపారు. రానున్న వానాకాలానికి రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను అందించాలని ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే విత్తన చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కార్పొరేట్ల ఖజానా నింపుతున్న మోడీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మహా):** గ్యాస్, ఇందన, నిత్యావసర సరుకుల ధరలను అడ్డుగోలుగా పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ఖజానాను నింపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసరాల ధరలు, ఇందన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ఖాళీ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించారు, అనంతరం అమరవీరుల స్తూపం సెంటర్లో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏదేళ్ల మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలను పెంచుకునే వెసులుబాటు కల్పించిన కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు జి వీరాస్వామి, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, రత్నకుమారి, ధనలక్ష్మి, జె గట్టయ్య, ధర్మరాజు, యూసుఫ్, పాటి మోహన్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

**ఖమ్మం ఏప్రిల్ -10 ,మహా:** సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హొటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని, నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెలుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం, ఏప్రిల్ మహా:** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రిఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపా యలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించా మని అన్నారు.**

**సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.**

### 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం

**రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు.**



# పండుగలా రజతోత్సవ సభ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మహా):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగలా నిర్వహించుకుందామని, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచడానికి ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతీ బి ఆర్ ఎస్ కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రజతోత్సవ సభను విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, జిల్లా నుండి, కొత్తగూడెం నియోజకవర్గ నుండి వేలాదిమంది తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు 10 లక్షల మంది జనం తరలి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో కెసిఆర్ పేరును చెరిపేయడం ఎవరి తరం కాదని, కెసిఆర్ తెలంగాణ చరిత్రలో మరో బాపూజీ అని అభివర్ణించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీలో బాదావత్ శాంతి, బుక్య సోనా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,టీబీజీకేస్ నాయకులు కాపు కృష్ణ పాల్గొన్నారు.

## కెసిఆర్ హేయంలో తెలంగాణ పురోగమనం

కెసిఆర్ హేయంలో తెలంగాణ రాష్టం నాడు పురోగమనంలో నడిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లో రాష్టం తిరోగమనంలో నడుస్తుందని వారు కాంగ్రెస్ పాలనను ఎద్దేవాచేశారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసి సగర్వంగా తలెత్తుకొనేలా చేసిన జెండా గులాబీ జెండా అంటూ వనమా, రేగా కార్యకర్తల ఉత్సాహపరిచారు. తెలంగాణ పాలిట భూతం కాంగ్రెస్ అని అబద్ధాలు, అన్యాయాలు, మోసాలు అనేది కాంగ్రెస్ పాలన విధానం అంటూ ఘాటుగా విమర్శించారు. ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారనీ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానం పచ్చి అబద్ధమని, తెలంగాణ ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించండి

**బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ అభివృద్ధి చేయాలి**

**ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంట విలువ పెరుగుతుంది**

**రైతులకు చేయూతనందించాలి**

**సమీక్షలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు**

**ఖమ్మం - మహా:** ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలని, భవిష్యత్తు అంతా ఫుడ్ ప్రాసెసింగ్ రంగాని దేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబులు పేర్కొన్నారు. ఆహార ప్రాసెసింగ్ రంగంపై టి ఎస్ ఐ సి సీఈవో టి. మధుసూధన్, ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సకల సౌకర్యాలకు బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ అనుకూలమన్నారు. అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కంపెనీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి , అన్ని అవకాశాలు కల్పించాలన్నారు. రవాణా పరంగా బుగ్గపాడుకు ఉన్న వసతులు ఎక్కడా లేవన్నారు. ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే ఉందన్నారు. అత్యధిక దిగుబడులు సాధించే రైతాంగం తెలంగాణకు ఉందన్నారు. విజయవాడ మచిలీపట్నం కోర్టుల కొద్ది సమీపంలో ఉందని వివరించారు.ఖమ్మం జిల్లాలో విరివిగా లభించే మామిడి, కొకో, ఆయిల్ పామ్, కొబ్బరి వంటి తోటల పంటల ప్రాసెసింగ్‌కు పార్క్ వసతులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అత్యధిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి ఆయా పంటలను ఫుడ్ ప్రెస్సింగ్ చేసే అవకాశం కల్పిస్తే ఆయా పంటలకు విలువ పెరిగి రైతులకు సిరుల పంట కురుస్తుందన్నారు. తెలంగాణలో



ప్రధానంగా ఖమ్మం జిల్లాలో మామిడి కొబ్బరి ఆయిల్ ఫామ్ కోకో పంటలు విరివిగా పండించే రైతాంగం ఉందన్నారు. ఫుడ్ పార్క్ ను అభివృద్ధి చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్, గ్రీన్ ఫీల్డ్ హైవే, విజయవాడ మరియు మచిలీపట్నం పోర్ట్‌కు సమీపంలో రవాణాలకు అనుకూలమైన ప్రదేశంలో ఉందని రవాణాకు లోటు లేదన్నారు. ముడి సరుకులు ఎక్కువగా అందుబాటులో ఉందని, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులను ఆకర్షించడంలో మెగా ఫుడ్ పార్క్ విఫలమవుతోందని తక్షణమే నిర్లక్ష్యం విడాలన్నారు. ధరలు ఎక్కువగా ఉండటం వలన పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విఫలమవుతున్నట్టు మంత్రుల దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. అయితే ధరలను పునఃసమీక్ష చేసి, పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూనిట్లు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాలు

అభ్యుదయ రైతులకు జయశంకర్ వర్సిటీ విత్తనాల వరం

వడగళ్ల వానల బాధితులకు పంట నష్టపరిహారం

జూన్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా విత్తనాల పంపిణీ

రైతన్నల భవితపై మంత్రి తుమ్మల దృష్టి



**ఖమ్మం - మహా:** రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతోన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు వరుసగా కొత్త పథకాలను ప్రవేశపెడుతోంది. తాజాగా, గ్రామ స్థాయిలోనే నాణ్యమైన విత్తనాలను అందించాలన్న లక్ష్యంతో 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' పేరుతో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. అభ్యుదయ దృక్పథం గల రైతులను గుర్తించి వారిని మెరుగైన విత్తనాలతో శక్తివంతం చేయాలని నిర్ణయించింది. అంతేకాదు, వడగళ్ల వానల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల సానుభూతి ప్రదర్శిస్తూ, తగిన పరిహారం అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ రెండు కీలక అంశాలు రైతుల భద్రతకు తోడ్పడే దిశగా సాగుతుండటంతో, గ్రామీణ వ్యవసాయ భవిష్యత్తుపై ఆశావహ వాతావరణం నెలకొంది.

### జయశంకర్ విత్తనాల వేదికగా అభివృద్ధి

వ్యవసాయ శాఖ ద్వారా రైతుల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' పేరుతో రూపకల్పన చేసిన ఈ పథకం ద్వారా నేరుగా నాణ్యమైన విత్తనాలను రైతుల దరిచేరనుంది. ముఖ్యంగా, స్థానిక అభ్యుదయ దృక్పథం కలిగిన రైతులను గుర్తించి, వారిని వ్యవసాయ రంగానికి మార్గదర్శకులుగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇది.

### ప్రతి గ్రామానికీ మేలు కలిగించేలా

ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం నుంచి ముగ్గురు నుంచి ఐదుగురు వరకు ఆసక్తి కలిగిన రైతులను ఎంపిక చేయనున్నారు. జూన్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించి, సుమారు 2,500 నుంచి 3,000 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ విత్తనాల ఎంపికలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నేరుగా ప్రమాణితమైన విత్తనాలను అందించనుంది.

### వడగళ్ల వానల పంట నష్టం.. ప్రభుత్వం స్పందనలో ముందంజ

గత నెలలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వడగళ్ల వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో, 8,408 ఎకరాల్లో పంట నష్టాన్ని గుర్తించినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. వాస్తవంగా నష్టాన్ని చక్కగా అంచనా వేసి, అతి త్వరలో తగిన పరిహారాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. రైతులకు తక్షణ ఉపశమనం కలగాలన్న ఉద్దేశంతో నష్టపరిహారం ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు.

### ప్రాథమిక నివేదిక ఆధారంగా పరిహారం

ఇటీవల ఏప్రిల్‌లో కురిసిన వడగళ్ల వానలు, ఈదురు గాలుల కారణంగా పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ నివేదికలను పరిశీలించి, నష్టపోయిన రైతులకు కూడా తగిన పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.

### రైతు సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి

రైతు సంక్షేమం మీద రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక దృష్టి, వ్యవసాయ రంగంలో స్థిరత్వానికి మార్గం వేస్తోంది. విత్తనాల పంపిణీ నుంచి నష్టపరిహారానికి వరుస చర్యలతో ప్రభుత్వం రైతుల పట్ల తన బాధ్యతను చాటిచెప్పుతోంది. ముఖ్యంగా అభ్యుదయ రైతులను విత్తన పంపిణీలో ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భవిష్యత్‌లో గ్రామ స్థాయిలోనే వ్యవసాయ విప్లవానికి గుట్టెడు విత్తనం వితరణ చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## మైనారిటీ యువత తలరాతను మార్చే పథకం రాజీవ్ యువ వికాసం



**మధిర ఏప్రిల్ 10 మహా:** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ మొహమ్మద్ ఫయాజ్ మైనార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి కోసం ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు అందజేస్తుంది అన్నారు. మధిర నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు మధిర మండలం, పట్టణంలోని ముస్లిం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ గౌసుద్దీన్ (షన్ను) మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు నూర్ మొహమ్మద్, రబ్బాని, షేక్ గౌసుద్దీన్, దూదేకుల జానీ, సుభాని, షేక్ మస్తాన్ ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెనుబల్లి, ఏప్రిల్ 10:మహా:** పెనుబల్లి మండలంలోని ముత్త గూడెం, సుబ్బాయిగూడెం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రైతులకు మేలు చేకూర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వినూత్నంగా దేశంలో ఎక్కడా లేనంతగా సన్న రకం వరికి క్వింటాలుకు రూ. 500 ప్రోత్సాహకాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లాభపడాలని ఆమె సూచించారు.

పచ్చదనపు గీతగా వేణుగోపాల్ నగర్ వాక్వే

## ఆహ్లాదాన్ని పంచుతున్న శుభ్రమైన వాతావరణం



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు అభినందనీయ ఉదాహరణగా నిలుస్తోంది వేణుగోపాల్ నగర్ వాక్వే. ఇక్కడి పచ్చదనం, పరిశుభ్రత స్థానికులనే కాదు, సందర్శకుల హృదయాలనూ గెలుచుకుంటోంది. రెండు వైపులా సమతూకంగా పెరిగిన పూల మొక్కలు, పచ్చని చెట్లు, నిశ్శబ్దంగా పారుతున్న గాలిఇవి అన్ని కలిసి ఒక ప్రకృతి వేదికను తలపిస్తుండగా, పాదచారులకు ఇది ఒక ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తోంది. ఇటీవల ఖమ్మం నగరాన్ని పర్యావరణ హితంగా తీర్చిదిద్దే దిశగా మున్సిపల్ అధికారులు చేపట్టిన పలు చర్యల ఫలితంగా ఇటువంటి మార్పులు చూస్తున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. వాక్వే రహదారి పక్కనే నాటి మొక్కలు ప్రస్తుతం వికసిస్తూ అందాన్ని పెంచుతున్నాయి. రకరకాల పూలతో అలరారుతున్న చెట్లు ఉదయం, సాయంత్రపు వాకింగ్‌కు వచ్చినవారికి ఆహ్లాదాన్నిస్తుండగా, రహదారిపై ఎలాంటి చెత్త కనిపించకుండా పరిశుభ్రత పరంగా సమర్థంగా నిర్వహణ జరుగుతోంది.

## రోడ్డుపై పండ్ల బండ్ల తొలగింపు

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలోని అతి రద్దీ కూడలైన కాలవొడ్డు ప్రాంతంలో రోడ్డుపై అనధికారంగా ఏర్పాటు చేసిన పండ్ల బండ్ల వలన నిత్యం ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుండటంతో ఖమ్మం నగర పాలక సంస్థ సత్వర చర్యలు చేపట్టింది. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు, విపత్తు ప్రతిస్పందన బృందం సభ్యులు కలిసి గురువారం ఉదయం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న పండ్ల బండ్లను తొలగించి, పునఃస్థాపన నిబంధనలపై విక్రేతలకు అవగాహన కల్పించారు.

## కేంద్రాలలో కాంటాలు శర వేగంగా చేపట్టాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 10 మహా :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్లాఖాన్ అధికారులను ఆదేశించారు. మండలంలో గురువారం పర్యటించారు. అనంతరం మామిడి తోటలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కాంటాలను మరింత వేగం పెంచుతామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కేంద్రాలకు సరిపడ గన్నీ సంచులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు నష్టం, కష్టం జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మిల్లర్లు తరుగు తీస్తే సహించమని హెచ్చరించారు. రైతులు ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చిన 24 గంటలలో కాంటాలు వేయటం... ఆపై రవాణా ను కూడ యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిల్లర్లు ఇబ్బంది పెడితే తమకు సమాచారం ఇవ్వాలని..లేని పక్షంలో నేరుగా వచ్చి కలిసి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వ్యవసాయ శాఖ ఏడీఏ బీ.సరిత, తహశీల్దార్ జె.మానిక్రావ్, ఎంపీడీవో యం.యర్రయ్య. ఏవో యం.రాధ, మండల పంచాయతీ అధికారి శివ. బోదులబండ చైర్మన్ అనంతు కాశయ్య, సొసైటీ సీఈవో అయినపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.




# క్రమ-శిక్షణే బీజేపీ పునాది

## గాం చలో బస్తీ చలోలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి

## స్థానిక ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం కావాలి: నెల్లూరి కోటేశ్వరరావు

**సత్తుపల్లి, ఏప్రిల్ 10.మహా:** బీజేపీ కార్యకర్తలు కేవలం ఓటు గెలిపించే యంత్రాలు మాత్రమే కాదు, వారు దేశభక్తి, నిస్వార్థ సేవా భావన, క్రమశిక్షణకు ప్రతీకలు. ఈ నైతిక విలువలపై పార్టీ ఎదుగుదల ఆధారపడి ఉంటుందనీ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. గురువారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల కేంద్రంలో బీజేపీ క్రియాశీలక సభ్యుల సదస్సు మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "బీజేపీ అంటే క్రమశిక్షణకు ప్రతీక. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ నైతికతను పునర్వ్యాఖ్యానించాలంటే క్రమశిక్షణను పాటించాల్సిందే. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థాయిలో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టి విజయాన్ని సాధించేందుకు సిద్ధంగా ఉండాలి," అని పేర్కొన్నారు.పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన 'గాం చలో – బస్తీ చలో' కార్యక్రమం ద్వారా కార్యకర్తలు ప్రజల మధ్యకి వెళ్లి బీజేపీ భావజాలాన్ని విస్తరించాలని అన్నారు. గ్రామ స్థాయిలో బీజేపీ బలపడితేనే రాష్ట్ర స్థాయిలో విజయం సాధ్యమవుతుందని, గ్రామ కమిటీలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు."ఈ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన తొమ్మిది అంశాలను ప్రతి కార్యకర్త తద్ధమైన పద్ధతిలో అమలు చేయాలి. ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ ఆధ్వర్యంలో పరిష్కార మార్గాలు సూచించాలి," అంటూ ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ , జిల్లా నేతలు భూక్య శ్యామ్ సుందర్ నాయక్, మండవు సుబ్బారావు, రవీంద్రర్, మండల స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**చర్ల, మహా:** భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన నాలుగు ఐ ఈ డీ లను భద్రతా బలగాలు గుర్తించి వాటిని నిర్వీర్యం చేశారు. చర్ల సమీపంలోలోని సరిహద్దు ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భీమవరం నుండి పూసుగుప్ప వెళ్లే దారిలో కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు మావోయిస్టులు బీరు బాటిళ్లలో అమర్చిన నాలుగు ఐ ఈ డి లను గుర్తించారు.అప్రమత్తంగా 204 కోబ్రాకు చెందిన బి డి బృందం నిర్వీర్యం చేశారు.దీంతో పెనుప్రమాదం తప్పింది.

## ప్రారంభమైన అంకమ్మ జాతర

**తల్లాడ ఏప్రిల్ 10, ( మహా ):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల ప్రారంభమయ్యింది.గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజ ప్రారంభంతో గ్రామంలో పెద్దలంతా ఆలయ ప్రాంగాణానికి చేరుకొని మంగళ తోరణాలతో,తోరణాలు కట్టారు, అనంతరం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,అమ్మవారికి అభిషేకం,చీరే సారలతో మొక్కులు తీర్చుట,అమ్మవార్లను ఊరేగింపుకు సిద్ధం చేయుట తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 8 గంటలకు అమ్మవారి మహా ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని,ఈ ఊరేగింపు గురువారం సాయంత్రం 8 గంటలకు ప్రారంభమై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు దేవాలయానికి చేరుకుంటుందని దాదాపు 24 గంటలకు పైగా ఈ ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు తెలియజేశారు.

## కుటుంబ భద్రతపై దృష్టి పెట్టాలి: కలెక్టర్

**ఖమ్మం - మహా:** టూ వీలర్స్ మెకానిక్ ల సమస్యలను తెలుసుకుందుకు గురువారం నేరుగా బీకే బజార్ లోని షాపులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మెకానిక్ యూనియన్ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. కాల్వొడ్డు లోని తీగల వంతెన నిర్మాణంతో కొన్ని టూ వీలర్ మెకానిక్ షాపులు పోతున్నాయని ప్రత్యామ్నాయంగా వారికి అక్కడే ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం లో నిరుపయోగంగా ఉన్న షాపులను కేటాయించాలని కోరారు. షాపు అభివృద్ధి కోసం బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీరు వృతి పనిలో శ్రమ చేస్తున్నందన మీతోపాటు కుటుంబాల భద్రతకు భీమా కల్పించుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు నమోదు చేసుకోవాలని అర్హత కలిగి వారికి లోన్ అందేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెకానిక్ ల భద్రత, కుటుంబ సంక్షేమం కొరకు ప్రత్యేక యోచన చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పిల్లల చదువులు, కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు.

## రామయ్యకు ఊంజల్ సేవ

**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారికి ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. రాత్రి సింహ వాహనం పై స్వామి వారికి మేళతాళాలు, మంగళ వాయుధ్యాలు, వేద మంత్రాల నడుమ రాజ వీధిలో తిరువీధి సేవ నిర్వహించారు. రామయ్యకు అడుగడుగునా భక్తులు మంగళ నీరాజనాలు పలికారు.



## జర్నలిస్టుల సమస్యలపై! టీడబ్ల్యూజేఎఫ్ నిఖార్సైన పోరాటం!!



**సత్తుపల్లి - మహా:** జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ నిఖార్సైన పోరాటం చేసుకుంటూ ముందుకు చేస్తోందని ఆ సంఘ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బట్టిపాటి రాజశేఖర్ జిల్లా కార్యదర్శి కొత్తవల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్ స్పష్టం చేశారు. సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్హాలులో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చీనేని బాలకృష్ణ అధ్యక్షతన గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందనడానికి ఇటీవల సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలే నిదర్శనమన్నారు. జర్నలిస్టులకు రేషన్ కార్డులు ఇప్పించడం, రాజీవ్ యువ వికాసం వథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయడం, రైల్వే పాసుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ విన్నపాన్ని బీఆర్ఎస్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ద్వారా రాజ్యసభ, రైల్వేమంత్రి దృష్టికి తీసుకెళ్లడం, ఆరోగ్యశ్రీ కార్డులు అన్ని అసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా కృషి చేయడం, జిల్లా, మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం కాళ్లరిగేలా మంత్రులు, అధికారులను కలవడం లాంటి కార్యక్రమాలను ఇటీవల కాలంలోనే టీడబ్ల్యూజేవ్ విజయవంతంగా నిర్వహించుకుంటూ వస్తోందన్నారు. టీడబ్ల్యూజేవ్లో ఏకో నారాయణలు, అదిరామ్లు ఉండరుగాక ఉండరని స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పదవులను వేలాడబట్టుకొనే ఉండే నాయకత్వాలు టీడబ్ల్యూజేఎఫ్ బైలాలోనే ఉండదన్నారు. సంఘ అభివృద్ధి కోసం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కష్టపడే మనస్తత్వం ఉన్న సభ్యులను సంఘం గుర్తించి పదవులు కట్టబెడుతుందని తేల్చి చెప్పారు. సంఘ జిల్లా నాయకులు బాలకృష్ణ, రవికిరణ్, మాధవరావు, సంజీవరావు, అయ్యప్ప జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు జాని, మూర్తి, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల నుంచి ఆర్వీఆర్, సాంబశివరావు, రాఘువ, వేలాద్రి, ముస్తఫా, మీరా, గంగాధర్, సుధాకర్, మెహరాజ్, బాజీ, మోహన్, సూర్య, జగన్, అశోక్, రోప్ని, సునీత, వలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**బోనకల్,మహా:** మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం,జిల్లా డైరీ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ ప్రెసిడెంట్ గా చిట్టోజు శ్రీనివాస్, కార్యదర్శిగా సారిక చైతన్య,కోశాధికారి కొంగల తిరుపతిరావు,మండల గౌరవ అధ్యక్షుడిగా మోదుగు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజేష్,సంయుక్త కార్యదర్శి షేక్ మదర్ సాహెబ్,తోటపల్లి తిరుపతిరావు,మండల ప్రచార కన్వీనర్ గా హెచ్ పోటి,కార్యవర్గ సభ్యులు గంగుల గోపయ్య స్వామి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎస్సై కడగండ్ల మధుబాబు హాజరయ్యారు, ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ నూతన డైరీలను వారు ఇరువురు ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి పనులు చేసుకుంటూ ముందంజలో నడిపి,మంచి పేరు తీసుకురావాలని తెలిపారు,దేవర నాగరాజు వేములూరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మారగాని వెంకట్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిన్నం కనకారావు,ప్రధాన కార్యదర్శి నీరుడు తిరుపతిరావు, కోశాధికారి ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు బోనకల్ మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వ్యవస్థాపకులు పల్లా శ్రీనివాస్,మామిళ్ళ నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ,మండలం ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ శివాజీ,రాకేష్, శ్రీనివాస్, సలీంబాబు,రాజు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.





# పోలెపల్లిలో పంటలపై బుల్డోజర్ దాడి

రైతుల రోదనలో న్యాయం వినపడుతుందా?

సాగుబడి భూములపై ప్రభుత్వ దండయాత్ర

కాళ్లపై పడి మొరపెట్టుకున్న రైతుబంధు

ఐదు దశాబ్దాల పండుబాటకు బలైన రైతులు

రిటర్నింగ్ వాల్ వెనుక రక్తరంజిత రైతుజీవితాలు

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా పోలెపల్లి గ్రామంలో రైతుల జీవితాధారంగా నిలిచిన సాగుబడి భూములపై ప్రభుత్వ యంత్రాంగం సడలిపోతున్న తీరును ఈ సంఘటన ప్రతిబింబిస్తుంది. ఐదు దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తూ జీవనాధారంగా సాగుపనులు చేస్తున్న భూములను రిటర్నింగ్ వాల్ నిర్మాణం పేరిట బలవంతంగా స్వాధీనం చేసుకోవడం తీరా ప్రజాస్వామ్యానికి శిరోభూషణంగా నిలుస్తుందా? కూతుళ్లకు కట్నంగా ఇచ్చిన భూములు కోల్పోతే, రెండో తలిదండ్రులాంటి రైతులు ఎలా బ్రతుకుతారు? పేద రైతులు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో తమ భవిష్యత్తును కోల్పోతున్న ఈ తరుణంలో, అధికారుల క్రూరత్వం, పాలకుల నిష్క్రియత ఎక్కడికెళ్లిపోతుందనే ప్రశ్నలు ప్రజల హృదయాల్లో మారుమోగుతున్నాయి. పోలీసుల ముందు విలపిస్తున్న రైతుల కన్నీళ్లకు, కాళ్ల మీద పడి మొరపెట్టుకున్న బాధితులకు న్యాయం జరగాలంటేప్రజాస్వామ్య తేజస్సు మేలుకోవాల్సిందే. పోలెపల్లి గ్రామంలో గురువారం అసాధారణ ఉద్రిక్తత చోటు చేసుకుంది. 50 ఏళ్లుగా సాగుబడి చేస్తున్న భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ నిర్మాణ యంత్రాలను గ్రామంలోకి తీసుకురావడం రైతుల ఆగ్రహానికి దారితీసింది. జేసీబీలు, బుల్డోజర్లతో అధికారులు సాయంత్రం సమయంలో భూముల్లోకి ప్రవేశించగా, రైతులు అక్కడే టెంట్లు వేసుకుని నిరసనకు దిగారు. రైతుల వివరాల ప్రకారం, 1960ల నాటి నుంచే తాము తాత్కాలికంగా అప్పటి నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నిర్మాణానికి ఇచ్చిన భూముల్లో పన్నులు చెల్లిస్తూ పంటలు సాగు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రిటర్నింగ్ వాల్ నిర్మాణం పేరుతో ఇప్పుడు ఆ భూములను ప్రభుత్వ భూములుగా చూపించి, ప్లాట్లు కేటాయిస్తామని మరోవైపు ప్రకటన చేస్తూ, మళ్లీ బలవంతపు స్వాధీనానికి ప్రయత్నించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇది మా జీవనాధారం

"ఇది మా జీవనాధారం. మా తల్లిదండ్రులు కష్టపడి సాగు మొదలుపెట్టిన భూమి. ఇప్పుడు మేము కడుపు నిండా తింటున్న ఒక్కటే ఆధారం ఇది. దీనిని లాక్కుంటే మేం ఏం తింటాం?" అంటూ పలువురు రైతులు కన్నీటి మాటలు చెప్పారు. ఆడపిల్లలకు కట్నంగా ఇచ్చిన భూములపైనా ప్రభుత్వం కన్నేసిందన్న వేదనతో కొందరు మహిళలు అధికారుల కాళ్ల మీద పడి మొరపడ్డారు. రైతుల వినతులకు ఏ ఒక్క అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం రైతుల ఆవేదనను మరింత తీవ్రం చేసింది. రైతుల పక్షాన సీపీఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి, ఇతర విపక్ష పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. "ఇది అభివృద్ధి కాదు. ఇది మాఫియా తరహా ఆస్తి స్వాధీనం. ప్రభుత్వం నోటితో ఒకటి, చేతులతో మరోటి చేస్తోంది. రైతుల బతుకులు తాకట్టు పెట్టే పనులు కొనసాగితే, తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుంది" అంటూ మండిపడ్డారు. రైతుల చెంత జేసీబీ ఆగిపోవడం, కానీ భూముల విషయంలో అధికారుల తీరులో మార్పు కనిపించకపోవడం, స్థానికంగా మరిన్ని నిరసనలు రేపే అవకాశం ఉంది. గ్రామంలోని సుమారు 200 కుటుంబాలకు ఈ భూములు ప్రాణాధారం. వీటిని కోల్పోతే వారు నగర వీధుల్లో నిలబడాల్సిన దుస్థితి తప్పదని చెబుతున్నారు.



# పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మహా):** పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గారు గురువారం తీర్పును వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా.. ఇల్లందు మండలం తంగెళ్లగడ్డకు చెందిన భూక్యా నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలైన ఆరు సంవత్సరాల బాలికను, నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 2024 జూలై 4 న తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయాడు. ఈ విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కే.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసారు. ప్రాసెక్యూషన్ తరఫున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం జడ్జి భూక్యా నాగేష్ ఏ నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.







# ప్రారంభమైన అంకమ్మ జాతర

**తల్లాడ ఏప్రిల్ 10, ( మహా ):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల ప్రారంభమయ్యింది. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజ ప్రారంభంతో గ్రామంలో పెద్దలంతా ఆలయ ప్రాంగాణానికి చేరుకొని మంగళ తోరణాలతో,తోరణాలు కట్టారు, అనంతరం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,అమ్మవారికి అభిషేకం,చీరే సారలతో మొక్కులు తీర్చుట,అమ్మవార్లను ఊరేగింపుకు సిద్ధం చేయుట తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 8 గంటలకు అమ్మవారి మహా ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని,ఈ ఊరేగింపు గురువారం సాయంత్రం 8 గంటలకు ప్రారంభమై శు క్రవారం సాయంత్రం 6 గంటలకు దేవాలయానికి చేరుకుంటుందని దాదాపు 24 గంటలకు పైగా ఈ ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు తెలియజేశారు. తొలుత దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డ చిన్న శ్రీనివాసరావు,పేరసాని నరసింహారావు,నున్నా వెంకటేశ్వరరావు, దిరిశాల వెంకటయ్య, శ్రీనివాసరావు, భూమా ప్రసాద్,యంట్రాతి రామారావు తదితరులు పాల్గొన్నారు.